# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుంచి చేరికలు
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో 900 మంది చేరిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్ 1 : గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గద్వాల అభివృద్ధి వెనుకబడి పోయిందని, బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల పట్టణ బీజేవైఎం నాయకుడు ప్రవీణ్‌కుమార్‌తోపాటు వెంకటేశ్, వీరేశ్, శంకర్, ధనుంజయ్, ప్రభాకర్‌తోపాటు 120 మంది, అదేవిధంగా బీజేపీ నాయకులు శోభన్‌గౌడ్, లక్ష్మన్నతోపాటు మరికొందరు, 200మంది భారీర్యాలీతో ఆరెకటిక సేవా సంఘం నాయకులు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గట్టు మండలంలోని నల్లగట్టుతండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్, నాగేశ్‌నాయక్, చిన్నారెడ్డినాయక్, మహేశ్‌నాయక్, రాధమ్మ, లలిత, శివమ్మ, లక్ష్మితోపాటు 150 మంది, గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 3,4 వార్డులకు చెందిన కౌన్సిలర్ సురేశ్ తమ్ముడు రవి, జయన్న, బీసన్న, సయ్యద్‌భాషతోపాటు 50 మంది, 1వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మాణిక్యమ్మ, రామచంద్రుడుతోపాటు భీమన్న, నాగన్న, రాముడుతోపాటు 100మంది, రెండోవార్డుకు చెందిన ఉప్పల రంజిత్‌కుమార్, గోపాల్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధురెడ్డితోపాటు 100 మంది, ధరూర్ మండలంలోని నర్సన్‌దొడ్డి ,ఉప్పేరు గ్రామాలకు చెందిన చంద్రాములు, జగదీశ్‌గౌడ్, వీరేశ్, అంజి, మాసిరెడ్డి, సతీశ్, కోటన్న, భగవంతురెడ్డితోపాటు 100 మంది, బీరెల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణారెడ్డితోపాటు జయసింహ, విజయమోహన్‌రెడ్డితోపాటు 50మంది పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన కార్యకర్తలు గెలుపునకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. తండాలను పంచాయతీలుగా గుర్తించిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అన్నారు. అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేసేందుకు అందరూ తమ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, ఎంపీపీ విజయ్‌కుమార్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అభిలాష్, సూర్యప్రకాష్, శ్రీకాంత్, బాలాజీ, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శిస్తే నాయకులవుతారా..?

- తెలంగాణను ఎండబెట్టిన వారికి అవకాశమివ్వాలా?
- రాహుల్.. కుటుంబ పాలన అంటే మీదే..
- రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే వారికి ఏం తెలుస్తుంది
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబర్ 1 : సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను తిడితే నాయకులవుతారా అంటూ ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎ మ్మెల్యే ఎర్రశేఖర్‌తో కలిసి బుధవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబ పాలనపై రాహుల్‌గాంధీ మాట్లాడ డం విడ్డూరంగా ఉందని.., ఆయన రాజకీయాల్లోకి ఎలా వచ్చాడో చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. మీ తాత ముత్తాతల నుంచి నీకు రాజకీయ వారసత్వం వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ.. ఇలా మీరంతా ఒక్క కుటుంబం కాదా అని పేర్కొన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా స్వరాష్ట్రం కోసం శ్రమించిన సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు రాజకీయల్లో ఉంటే తప్పేముందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఢిల్లీలో ఉంటే.. తమ నాయకుడు, ప్రగతి ప్రదాత సీఎం కేసీఆర్ గల్లీలో ఉందనే విషయాన్ని గమనించాలన్నారు. తామే వస్తాం.. ఏదో చేస్తాం.. అంటూ చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాసిచ్చిన స్రిప్ట్ చదువుతున్న రాహుల్‌గాంధీకి ఇక్కడ జరిగే విషయాలెలా తెలుస్తాయన్నారు. ఆయన ఒక రీడర్‌లాగా పనికివస్తారన్నారు. రూ.లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని మాట్లాడుతున్న రాహుల్‌ను చూస్తే జాలి కలుగుతున్నదన్నారు. 1969 ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రం ఇచ్చినట్లే ఇచ్చి ఆలస్యం చేసి అనేక మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ జోడో యాత్ర ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ తప్పా వేరే పార్టీ ఉండకూడదన్నదే వారి కుటిల ప్రయత్నమన్నారు. అందులో భాగంగానే బీజేపీ నుంచి వచ్చిన వ్యక్తికి మహబూబ్‌నగర్ కాంగ్రెస్ టికెట్ ఇచ్చారన్నారు. రాహుల్‌గాంధీ పొర్లిపొర్లి దండాలు పెట్టినా ప్రజలు నమ్మరన్నారు. ద ర్శకుడు దాసరి తీసిన ఎమ్మెల్యే ఏడుకొండలు సినిమాలాగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని.. అనేక మంది ము ఖ్యమంత్రి ఆశావహులు ఉన్న పార్టీలో పగటి కలలు కం టున్నారన్నారు. మంచి చేసిన బీఆర్‌ఎస్ వైపే ప్రజలంతా ఉన్నారని తెలిపారు.

***కాంగ్రెస్ పార్టీది మోస చరిత్ర.. : మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్***

కాంగ్రెస్ పార్టీ ఉన్నదే ప్రజలు, నాయకులను మోసం చేసేందుకని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తెలిపారు. వారి చేతుల్లో మోసపోయిన తనే ఒక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో బీసీలు బలంగా ఉన్న చోట టికెట్లు లేకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఎక్కడైతే ఓడిపోతారో అక్కడ మాత్రమే బీసీలకు సీట్లు ఇస్తున్నదంటూ మండిపడ్డారు. బీసీవాదం లేదని చెప్పేందుకే ఇలాంటి కుటిల యత్నాలు చేస్తున్నదన్నారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాల్లో పార్టీ కోసం కష్టపడి శ్రమించిన నాయకులను కాదని.. డబ్బులు తీసుకొని అగ్రవర్ణాలకు సీట్లు కేటాయించిందన్నారు. రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వంటి నాయకులు ఉన్నంత వరకు బజారులో కూరగాయల్లాగా టికెట్లు అమ్ముకుంటుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, ముడా చైర్మన్ వెంకన్న, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, నాయలు రామకృష్ణ, పాషా పాల్గొన్నారు.

***అభివృద్ధిలో భాగస్వాములవుతాం..***

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 1 : పదేండ్లల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి.. తాము కూడా భాగస్వాములయ్యేందుకు బీఆర్‌ఎస్‌లోకి వ చ్చామని ఆమ్ ఆద్మీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బా బుల్‌రెడ్డి తెలిపారు. ఆమ్‌ఆద్మీ ప్రధాన కార్యదర్శి వెం కటేశ్, శ్రీనివాస్‌కుమార్, సతీశ్‌రెడ్డి, రాములు, బాల్‌రె డ్డి, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, సాబేర్‌తోసహా 200 మంది.., అలాగే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో 300 మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాంలక్ష్మణ్, నాయకులు నటరాజు, షబ్బీర్, రమణయ్య ఉన్నారు.

***మరింత అభివృద్ధే తమ లక్ష్యం..***

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 1 : మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరింత డెవలప్ చేయడమే తమ లక్ష్యమని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీలోని న్యూమోతీనగర్, న్యూగంజ్, క్రిష్టియన్‌పల్లి, ఓల్డ్‌మోతీనగర్, పోచమ్మ టెంపుల్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. సంజయ్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎక్కడ నష్టం జరుగుతుందో అక్కడ తాను ఉంటానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహులు, నాయకులు రషీద్‌ఖాన్, ఖాజాపాషా, బాబుల్‌రెడ్డి, పెద్ద విజయ్‌కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పనిచేయాలి

- ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయొద్దు
- జోగులాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి
- శిక్షణకు హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 1 : రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్నందునా ఎన్నికల టీంలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ సమావేశ హాల్‌లోఎన్నికలకు సంబంధించి ఎస్‌ఎస్‌టీ, ఎస్‌ఎఫ్‌టీ, వీవీఎస్‌టీ, ఖర్చుల వివరాలు సేకరించే టీంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల, అలంపూర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సిబ్బంది విధుల్లో హాజరైనట్లు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఫామ్-12 ద్వారా బ్యాలెట్ పత్రంతో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అన్ని టీంలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని వీడియో తీయాలన్నారు. నగదు, మద్యం రవాణా దృష్ట్యా బార్డర్ చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు పక్కాగా నిర్వహించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు ఎదురైతే ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోవాలన్నారు. ఈ టీం నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు. జిల్లాలో స్టాటిస్టిక్ సర్వేలెన్స్‌టీం(ఎస్‌ఎస్‌టీ) చురుకుగా పని చేయాలన్నారు. ఎక్కడైనా రూ.50వేల కన్నా అధికంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే సీజ్ చేయాలన్నారు. నగదుకు సంబంధించి పూర్తి వివరాలు గ్రీవెన్స్ కమిటీకి పంపాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రజల్లో ఓటు హక్కు అవగాహనపై స్వీప్ కార్యక్రమాలు మెప్మా, మహిళా సంఘాల గ్రూపుల సభ్యుల ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కుపై ప్రజలకు కళాకారులతో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాసులు, ఆర్డీవో చంద్రకళ, అధికారులు రమేశ్‌బాబు, లక్ష్మణ్, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

**షోకాజ్ నోటీసులు జారీ..**

జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో పీవో, ఏపీవో అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బుధవారం రెండు నియోజకవర్గాలకు సంబంధించి శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని పీవోలు గద్వాల నియోజకరవ్గంలో 16మందికి, అలంపూర్ నియోజకరవ్గంలో 12మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

## నామినేషన్ పత్రాల్లో తప్పులు ఉండొద్దు

- అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, శ్రీనివాసులు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్లు

గద్వాల, నవంబర్ 1 : నామినేషన్ పత్రాల్లో తప్పులకు ఆస్కారం లేకుండా ఫారం-ఏ, ఫారం-బీలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అఫిడవిట్ విషయంలో అభ్యర్థులు తిరస్కరణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని రెండు నియోజకవర్గాల రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫారం-ఏ,బీ నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థితోపాటు మరో నలుగురు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. వాహనాలను 100మీటర్ల దూరంలో ఉంచాలని, సువిధ యాప్ ద్వారా ఆయా రాజకీయ పార్టీలు వారు నామినేషన్ వేసేందుకు 48గంటల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి సింగిల్ ఖాతా నిర్వహణ, వాహనాల అనుమతులు తీసుకోవాలన్నారు. ఫారంలో ఖాళీలు ఉండరాదని, అలా చేస్తే నామినేషన్ తిరస్కరణకు గురి అవుతుందన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు అఫిడవిట్ సమర్పించే సమయంలో తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. అఫిడవిట్‌పై అభ్యంతరాలు ఉంటే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు. ప్రభుత్వానికి వాటర్, విద్యుత్ బిల్లులు కట్టని యెడల నామినేషన్ తిరస్కరణకు గురి అవుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.